విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 10 ఏప్రిల్ 2025 8 పేజీలు

గ్యాస్ బండపై..

రూ.50లు బాదుడు

- ప్రజల గుండెల్లో గ్యాస్ మంటలు
- తిరుపతి జిల్లా నాయుడుపేటలో గ్యాస్ డెలివరీ చార్జీలలో తగ్గేదే లేదంటున్న గ్యాస్ ఏజెన్సీలు..
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- లబోదిబోమంటున్న ప్రజలు

విశాలాంధ్ర – నాయుడుపేట: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండరుపై రూ.50 పెంచి వినియోగదారులపై భారం మోపితే తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలు డెలివరీ చార్జెస్‌లో మేం ఏమీ తక్కువ కాదంటూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. బుక్ చేసిన రెండు మూడు రోజుల్లో డెలివరీ చేయకుండా, డెలివరీ బాయ్స్ నాయుడుపేటలో కొన్ని ప్రాంతాలు ఏర్పరచుకుని, అక్కడికి వచ్చి తీసుకోండి మేము డెలివరీ చేయలేం అని తెగేసి చెప్తున్నారు. ఐదు కిలోమీటర్ల లోపల ఎటువంటి చార్జీలు వసూలు చేయరాదు. ఐదు కిలోమీటర్ల నుండి 15 కిలోమీటర్ల వరకు

2లో

నైపుణ్యం కలిగిన వారికి మెండుగా

ఉపాధి అవకాశాలు

- జిల్లా జైలులోని ఖైదీలకు మల్టీ స్కిల్ ట్రేడ్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్

విశాలాంధ – చిత్తూరు: వృత్తిరీత్యా నైపుణ్యం కలిగిన వారికి మాత్రమే ఉపాధి అవకాశాలు ఎక్కువ వస్తాయని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్య శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా జైలులో ఖైదీలకు సంకల్ప- స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్

2

నరసింగాపురంలో..

దారుణం

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం నరశింగాపురం దళితవాడలో దారుణం చోటుచేసుకుంది. రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం గ్రామానికి చెందిన అజయ్‌కు చంద్రగిరి మండలం నరశింగాపురం దారిలోని కొత్తూరు దళివాడలో ఉంటున్న తన సోదరి ఇంటికి తరచూ వచ్చి వెళుతుండేవాడు. నరశింగాపురం కాలనీకి

2

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

- తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

సముద్రంలోకి తాబేలు పిల్లలు విడుదల

విశాలాంధ్ర – చిల్లకూరు: పర్యావరణ పరిరక్షణకు, సముద్రం లోని జీవసంపద సమతుల్యత కాపాడటంకోసం, గుమ్మళ్ళదిబ్బ ప్రాంతంలో బుధవారం సముద్రం లోకి 5300 తాబేళ్ళపిల్లలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ముఖ్య అతిధిగా, జిల్లా అటవీశాఖ డిఎఫ్‌వో వివేక్ ఆనంద్ ఆధ్వర్యంలో జిందాల్ పవర్ లిమిటెడ్ యాజమా న్యం వారు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిందాల్-సింహ పురి విద్యుత్ పరిశ్రమ యాజమాన్యం, భాధ్యులు చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు. తీరప్రాంత అభివృద్ధిలో టూరిజం, బీచ్ సందర్శన రాబోయే కాలంలో ప్రత్యేక పాత్ర పోషించిడం తథ్యమని ప్రకటించారు. తీరప్రాంత అభివృద్ధి లో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, గౌరవ ప్రధాని నరేంద్రమోడీ చొరవతో రూపుదిదు ద్కుంటున్న క్రిస్ సిటీ ద్వారా ఉపాధి అవకా శాలు, భారతదేశం లోనే

2

చంద్ర రాజేశ్వరరావు త్యాగాలు

నేటి యువతకు ఆదర్శం కావాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర – తిరుపతి: స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు త్యాగాలను నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అప్పుడే కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ముందుకు పోవడానికి మార్గం సుగమమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు స్పష్టం చేశారు మహనీయుడు సెంటర్ రాజేశ్వరరావు 31 వ వర్ధంతి సందర్భంగా తిరుపతి నగరం బైరాగి పట్టెడులోనే సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

2లో

రూ.50లు బాదుడు

(మొదటి పేజీ తరువాయి) కేవలం 20 రూపాయలు మాత్రమే తీసుకోవాలి 15 కిలోమీటర్ల అవతల ఉంటే కేవలం 30 రూపాయల మాత్రమే చార్జెస్ చూసుకోవాలి. ఇది సివిల్ సప్లై చెప్పిన మాట. అయితే ఐదు కిలోమీటర్ల లోపలే డెలివరీ బాయ్స్ 30 నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. మేనకూరుకు గ్యాస్ అందించే డెలివరీ బాయ్స్ వెళ్లకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక చేసేది ఏమీ లేక తప్పనిసరి పరిస్థితుల్లో వారు తెలిపిన ప్రదేశానికి వెళ్లి తీసుకుంటున్నారు. అంతేకాకుండా ఈ గ్యాస్ ఏజెన్సీ వారు ఒకరు బుక్ చేస్తే మరొకరికి డెలివరీ చేస్తూ ఇంకొకరు బుక్ చేస్తే మరొకరికి డెలివరీ చేస్తూ గ్యాస్ డెలివరీలో ఆలస్యం చేస్తున్నారు. మొదులే కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల మీద భారాలు పెడుతుంటే.. ఈ డెలివరీ చార్జీలలో ఏమాత్రం తగ్గకుండా వినియోగదారులను మరీ ఇబ్బంది పెడుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా తెలియనట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు చేస్తున్నారు. డెలివరీ చార్జీలలో దాదాపు 50 రూపాయలు వసూలు చేస్తునా సివిల్ సప్లై మరియు స్థానిక అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అధికారులు ఏమైనా ముడుపులు అందుతున్నాయా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధించిన అధికారులు ఈ గ్యాస్ ఏజెన్సీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయుడుపేట ప్రజానీకం కోరుకుంటోంది.

దారుణం

(మొదటి పేజీ తరువాయి) చెందిన 17ఏళ్ళ మైనర్‌ను అజయ్ ప్రేమించాడు. 6నెలల క్రితం మైనర్ బాలిక గర్భం దాల్చడంతో బిడ్డను చంపి బాలికను కుటుంబ సభ్యులు హాస్పిటల్‌లో చేర్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అజయ్ పై ఫోక్స్ కేసు నమోదు చేసి పోలీసులు జైలుకు పంపడం జరిగింది. జైలులో ఉన్న అజయ్‌ను కలుస్తూ వచ్చిన మైనర్ బాలిక ఈ విషయం ఇంట్లో తెలియడంతో బాలికను వేదింపులకు గురిచేస్తూ వచ్చారు. బాలిక శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో గంటల వ్యవధిలో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కాల్చివేసినట్లు సమాచారం. హత్య చేశారా..? ఆత్మహత్య చేసుకుందా అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి) ట్రేడ్ కింద శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ల ప్రధానం కార్యక్రమము నకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఏసి మెకానిక్ వంటి వృత్తుల వారు నైపుణ్యాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖైదీలు శిక్ష అనంతరం సత్ప్రవర్తనతో ఆర్థికంగా ఎదగడానికి సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్ ట్రేడ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం ద్వారా మరింతమందికి నైపుణ్యాబివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిఆర్డిఏ, స్కిల్ డెవలప్మెంట్ అధికారుల ద్వారా ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, తద్వారా వారు పొందిన నైపుణ్య శిక్షణ మేరకు ఉపాధి ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. జిల్లా జైల్ సుపెరింటెండెట్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఫిబ్రవరి 18 నుండి మార్చి 24 వరకు 34 మంది జైలు ఖైదీలకు డి ఆర్ డి ఏ, స్కిల్ డెవలప్మెంట్, న్యాక్ సమన్వయంతో మల్టీ స్కిల్ ట్రేడ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఖైదీలందరికీ విజయవంతంగా శిక్షణా తరగతులు పూర్తి చేయడం జరిగిందని,ఈ కార్యక్రమం ద్వారా శిక్ష అనంతరం పౌర సమాజంలోకి అడుగుపెట్టిన అనంతరం ఎటువంటి తప్పులు చేయకుండా సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడానికి మార్గం చూపడం జరుగుతుందన్నారు. జిల్లాలో జైల్ లో మహిళా ఖైదీలు ఉన్నారని, వీరికి టైలరింగ్ వృత్తిలో శిక్షణ అందిస్తే భవిష్యత్తులో ఉపాధి కలుగుతుందని కలెక్టర్ ను కోరారు.ఖైదీల సంక్షేమం నిమిత్తం శిక్ష ముగిసిన అనంతరం జీవనోపాధుల కొరకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని, ఓపెన్ క్లాస్ ద్వారా 10వ తరగతి శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ పిడి శ్రీదేవి, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్, న్యాక్ ఏడి సతీష్,జైల్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం కావాలి

(మొదటి పేజీ తరువాయి) అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు సిపిఐ కార్యదర్శిగా పనిచేసే ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి కృషిచేసిన సెంటర్ రాజేశ్వరరావు గారు మహనీయుడు అన్నారు 1974లో సోవియట్ యూనియన్ అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసిందని అది అతని కమ్యూనిస్టు సేవలకు గుర్తింపుగా లభించిందని అన్నారు కృష్ణాజిల్లా చల్లపల్లి జమిందార్ కు వ్యతిరేకంగా భూ పోరాటం చేసి వందలాది ఎకరాలు భూములను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద శక్తుల ఆగడాలను అడ్డుకోవాలంటే జనసేవాదళ్ తప్పనిసరి అవసరమని గుర్తించి దాన్ని జనసేవ దళ్ ఏర్పాటు చేసి కర్ర పట్టుకుని దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీలపై జరిగే దాడుల్లో స్వయంగా పాల్గొని మతోన్మాద శక్తుల గుండెల్లో గుబులు పుట్టించిన మహా నేత అని అలాంటి మహా నేత ఆశయాలను త్యాగాలను నేటి యువతకు యువతకు స్ఫూర్తినిచ్చిన మహా విప్లవకారుడు చంద్ర రాజేశ్వరరావు అని గుర్తు చేశారు. అమరజీవి చంద్ర రాజేశ్వరరావు గారు ప్రజా ఉద్యమాలు ఉన్నంతకాలం ఆయన పోరాటాలు ఎర్రజెండా రూపంలో ప్రజల గుండెల్లో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ బండి చలపతి,నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి కే పద్మనాభరెడ్డి, వి.ఉదయ్ కుమార్ , ఎం రామకృష్ణ జె నాగరాజు మహేంద్ర గోవింద స్వామి శ్రీనివాసులు ఓం రాజ్ అల్లా బక్షు సురేష్ తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) ప్రముఖ పారిశ్రామికవాడగా , ప్రపంచ వ్యాపారరంగంలో సుస్థిర స్థానం రాబోవడం నిజం అని తెలిపారు. తీరప్రాంత గ్రామస్తులు, ప్రజలు మరియు స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారి మద్దతు తో క్రిస్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. స్థానికులకు ప్రతి పనిలోను, ప్రతి అంశంలోను రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, తాను వారి సంక్షేమం కోసం ప్రత్యేక భాధ్యతను తీసుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర రెడ్డి, తమ్మినపట్నం సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం, కోట సతీష్ యాదవ్ , పెదకాపు భక్తాని రామయ్య, మేఃల వెంకయ్య టీడీపీ తిరుపతి జిల్లా మత్ససెల్ కార్యదర్శి, కోలంగారి సుబ్రహ్మణ్యం, నాగూర్ , కాపులు, జిందాల్ ప్లాంట్ హెడ్ కే. శ్రీనివాసరావు , సిఎస్ ఆర్ విల్సన్ టీం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంతం భూములను కాపాడండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం అముడూరు పంచాయతీ మల్లంపల్లిలో ఆక్రమణకు గురైన గ్రామకంతం భూములు కాపాడాలని ఆ గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం శ్రీకాళహస్తిలో జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటను కలసి వినతిపత్రం సమర్పించారు. మల్లంపల్లెలో సర్వే నంబరు:300-10లో 1.92 ఎకరాల గ్రామకంతం భూమిని వైసీపీకి చెందిన ఓ నేత ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఈ భూమిని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ ఆక్రమణపై రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినా వారు పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యపై స్పందించిన వినుత కోట వెంటనే శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డికి తెలియచేశారు. గ్రామకంతం ఆక్రమణ నుంచి కాపాడాలని ఆమె కోరారు. ఇందుకు ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

– ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజానాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని స్వామి విద్యా ప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజానాయుడు పిలుపునిచ్చారు. ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజానాయుడు మాట్లాడుతూ... కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఇందులో భాగస్వాములైన విద్యార్థులు, అధ్యాపకులను ఆయన అభినందించారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్ డాక్టర్ సి.బాపనయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చెత్త పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఈ చెత్త వలన కలిగే నష్టాలు... ఎలా నివారించాలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహవర్మ, టి.సునీత, డాక్టర్ టి.సునీత, డాక్టర్ టి.సుధీర్, జేకేసీ ఎప్టీఎం గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలి

– కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 25 వార్డులో గల కర్ణాల వీధి, అరవల్లి వీధి, వేశాలమ్మ గుడి వీధి, బలిజ వీధి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వస్తున్న పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో చెత్త వాహనం వచ్చేలా చూడాలన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం.FEDTPTSTL0531037 1.శ్రీమతి నాగసల్ల జ్యోతి తండ్రి ప్రసాదరావు జోరేపల్లి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. శ్రీ ఎన్ విజయ్ భాస్కర్ తండ్రి ఎన్ గంగాధరం, ఇద్దరి నివాసం: ఫ్లాట్ నం:73, 2వ అంతస్తు, సాయి నిలయం, బిటిఆర్ కాలనీ, తిరుపతి-517501.	ఈ కింది సరిహద్దుల పరిధిలో ఆంధ్రప్రదేశ్, తిరుపతి, తొట్టంబేడు సబ్ జిల్లా, యేర్పేడు మండలం, విక్రుతమల రెవిన్యూ గ్రామ ఖాతాలు, మర్రిమండ బిసి కాలనీ, సర్వే నం.163-11, అసెస్మెంట్ నం.733, డోర్ నం.4-262, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు మరియు మొదటి అంతస్తు ఇల్లు. హద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: ధర్మారెడ్డికి చెందిన ఇల్లు,ఉత్తరం: స్నేహలతకు చెందిన ఇల్లు, దక్షిణం: లక్ష్మమ్మకు చెందిన ఇల్లు.	తేదీ: 24-03-2025 తేదీ: 21-03-2025 నాటికి రూ.26,14,264.00/-(ఇరవై ఆరు లక్షల పద్నాలుగు వేల రెండువందల అరవైనాలుగు రూపాయలు మాత్రమే) ఎన్‌పీఏ తేదీ: 06-03-2025

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్దేశిత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

ప్రదేశము: తిరుపతి
తేదీ : 10/04/2025

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

వంట గ్యాస్ ధరలు తగ్గించాలి : సిపిఐ

విశాలాంధ్ర - చిత్తూరు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోదీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాసు ధరలకు వ్యతిరేకంగా బుధవారం చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి బిజెపి మోదీ ప్రభుత్వం ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా,ఇప్పటికే సామాన్య,మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలపై ఎలాంటి భారం మోపమని, ధరలు పెంచమని, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని, రైతులకు రెట్టింపు ఆదాయం తెస్తామని అనేక హామీలు ఇచ్చి సంస్కరణల పేరుతో కరెంటు చార్జీలు పెంచడంతో ప్రజలు కరెంట్ చార్జీలు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నఫలంగా ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే ఉన్నపలంగా పెట్రోలు, డీజిల్,వంట గ్యాస్ ధరలను పెంచి ప్రజల బతుకులను అతలా కుతలం చేయడానికి బిజెపి ప్రభుత్వానికి తగదన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను ఉపసంహరించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండడానికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్య తరగతి ప్రజల పైన అధిక భారాన్ని మోపుతుంటే కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ప్రశ్నిం చకపోవడం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం మహిళలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకు న్నారని కానీ మహిళలు నిత్యం వాడుకునే వంట గ్యాస్ ధరలను పెంచి మహిళ ఆగ్రహానికి లోనయ్యారని వాపోయారు ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారులు ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్య మం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకులు కే.మణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.విజయకుమార్, ఏ.జామిలాబీ,ఏ. కవిత, మోహన్, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా గుమ్మళ్ల రాజేశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా ఏపీఎస్ ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ గా శ్రీకాళహస్తికి చెందిన న్యాయవాది గుమ్మళ్ల రాజేశ్వరరావును బుధవారం నియమించారు. శ్రీకాళహస్తిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పడిన తరువాత మొట్టమొదటిగా ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమిం చడం తనకు చాలా సంతోషంగా ఉందని గుమ్మళ్ల రాజేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీలోని పెండింగ్ కేసులను త్వరతగతిన పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు.

అమెరికా వెళ్లే విద్యార్థులు జాగ్రత్త

- డాక్టర్ ముక్కు తులసీకుమార్



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమెరికా వెళ్లే విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ప్రవాస భారతీయుడు డాక్టర్ ముక్కు తులసీ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన బుధవారం దుబాయ్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కొన్ని కన్సల్టెన్సీలు మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కాలేజీలో చేరే ముందు స్నేహితులు, బంధువులు లేదా ప్రభుత్వం ద్వారా నడిచే ఏపీఎన్ఆర్టీ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకోవాలని తులసీకుమార్ సూచించారు. అమెరికాలో విద్యా మంత్రిత్వ శాఖను అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రద్దు పరి చారన్నారు. ఇది విదేశీ విద్యార్థులకు గొడ్డలి పెట్టు అన్నా రు. ఇండియా నుంచి వెళ్లిన విద్యార్థులు తల్లిదండ్రులకు ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ఏదైనా తాత్కాలిక ఉద్యోగాలు చేసుకునే వారన్నారు. అయితే ఇకపై ఆ అవకాశం ఉండక పోవచ్చు న్నారు. ఇది కూడా తల్లిదండ్రుల మీద భారం కావొచ్చు న్నారు. కొన్ని కన్సల్టెన్సీ నిర్వా హకులు మంచి కాలేజీ అని చెప్పి మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది ప్రతి ఒక్కరూ గమనించాలని తులసీకుమార్ కోరారు. ఇక కొన్ని కన్సల్టెన్సీలు తమ కమీషను కోసం బ్యాంకుకు తప్పుడు పత్రాలు సృష్టించే అవకాశం ఉంద న్నారు. ఇలా చేయడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడతార న్నారు. ప్రస్తుతం అమెరికాలో వీసాలు తగ్గించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోం దన్నా రు. అమెరికాలో నివసిస్తున్న తెలుగు వారు అనేకమంది ఇబ్బంది పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారని డాక్టర్ ముక్కు తులసీ కుమార్ తెలిపారు. ఇది ప్రతి ఒక్కరూ గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరుకున్నారు.

సీనియర్ నాయకుడు లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర- కార్వేటినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టీ. లక్ష్మయ్య(74) అకాల మృతి పార్టీకి తీరని లోటని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. లక్ష్మయ్య ఆకస్మికంగా మృతి చెందిన సమాచారాన్ని అందుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి బుధవారం కార్వేటినగరం పెద్ద దళితవాడకు చేరుకున్ని ఆయన మృత దేహంపై పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కటుంబాన్ని ఓదార్చారు. రాజకీ యంగా తనకు అన్ని విధాల అండా ఉంటూ వచ్చిన లక్ష్మయ్య కుటుంబంలో ఆయ న అకాల మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నాని అన్నారు. అదేవి ధంగా లక్ష్మయ్య మృతి చెందిన సమాచారాన్ని అందుకున్న ఎంపీపీ లతా బాలాజీ, మేజర్ పంచాయతీ కార్వేట్ నగరం సర్పంచ్ ధనంజయవర్మ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రా జు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, ఎంపీటీసీ దన్రాజ్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యూకేజీ నుంచి ఒకటవ తరగతికి వెళ్లే విద్యార్థులకు సన్మానం చేయడంతో పాటు పట్టా, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంటు జనార్ధనరావు పవార్ మాట్లాడుతూ... విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణతో మెలగాలన్నారు. బాగా చదవుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తమ పాఠశాల క్రమశిక్షణకు, ఉత్తమ బోధనకు నిలయమన్నారు. అంతకుమునుపు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిం పచేశాయి. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విశాల, రవినాయుడు, కన్నెమడుగు జిషాంత్, కన్నెమ డుగు జగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకులను అలరించిన అర్జున తపస్సు

విశాలాంధ్ర - పెనుమూరు : మండల కేంద్రంలోని పెనుమూరులో స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద వారం రోజులుగా జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అర్జునుడు తపస్సు మానేక్కుతూ ప్రతి మెట్టుకు ఒక పాటతో ప్రేక్షకులను అల్రింపజేశాడు మండలంలో ఉన్నటువంటి చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలందరూ వీక్షించారు అర్జునుడు భక్తిశ్రద్దలతో తపస్సు మానేకే భక్తులకు విభూది నిమ్మకాయలు. అరటి పండ్లు పైనుండి విసిరాడు అదృష్టంగా భావించి భక్తులు తీసుకెళ్లారు. అలాగే ఆదివారం దుర్యోధన వద కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా ఏం.పరాల విశ్వనాథ నాయుడు, గౌరీ శంకర్ ఈ మహాభారతవత్వాన్ని నడుపుతున్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పురపాలక సంఘం వారు బుధవారం పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహం, పురపాలక శాఖ ఆవరణం, రైల్వే స్టేషన్, శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలో అమర జ్యోతి కళ్యాణ మండపం వద్ద ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పట్టణ అధ్యక్షులు జి.విజయకుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో కమిషనరు బీవీ గిరికుమార్, టీడీపీ నాయకులు సుబ్బయ్య, వేలు, గోపీనాథ్, వెంకటేష్ చౌదరి, మధు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గ డబ్లింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

- కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తన నిరంతర ప్రయత్నాలతో మరో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గాన్ని డబుల్ లైన్‌గా అభివృద్ధి చేయడానికి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం 104 కిలోమీటర్ల పొడవుతో, దాదాపు రూ.1332 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో ఈ లైన్ విస్తరించబడి ఉంది. ఈ లైన్ నిర్మా ణంతో తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకి ప్రయాణ సమయం తగ్గి, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. రవాణా సామర్థ్యం తోపాటుగా వ్యయం కూడా తగ్గుతుం దన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదింపజేయడంలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక శ్రద్ధ వహిం చారు. ఆయన గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి విన్నవించడం, రైల్వే శాఖకు సంబంధించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కు కూడా సమస్యను గూర్చి వివరించారు. ఇండియన్ రైల్వే బోర్డు ఛైర్మన్, సిఈఓలతో సమావేశం కావడం ద్వారా ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇవన్నీ కలిపి కేంద్రం నుండి ఆమోదం రాకడానికి కీలకంగా నిలిచాయి. ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

కమ్మపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-దక్కిలి: దక్కిలి మండలంలోని అన్ని గ్రామాల లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి అందులో భాగంగా మండ లంలోని కమ్మపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. రామా లయమునకు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణతో భజనలతో ఆనందోత్సవాల మధ్య వైభవం గా జరుగుతున్నవి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హించారు ఉభయ దాతలు భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో నైవె ద్యం ముందుగా గణేషునికి సమర్పించి, రామాలయంలో స్వామికి నైవేద్యం సమర్పించారు. మధ్యాహ్నం అన్న వితరణ నిర్వహిం చారు. సాయంత్రం భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్.హరి ప్రసాద్ దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహా రాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ ఎన్.హరి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ షరీనా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 11 సంవత్సరములు నుండి నిరంతరాయంగా ఈ కార్యక్రమం చేస్తున్నందుకు వారందరినీ అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన డాక్టర్ హరి ప్రసాద్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ నేను జే.వి.వి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని అవసరమైతే జే.వి.వి.వారితో కలిసి ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి.అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమ రావు, రామ మోహన్, ప్రభాకర్, ఇబ్రహీం, సుబ్బారావు, ఆనంద్, శ్రీనివాసాచారి, రజినీ, నిమ్మకాయల రవి, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసుందర సిద్ధి వినాయక ఆలయంలో నేడు కుంభాభిషేక వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూ నిటీ వైద్యశాల ప్రాంగణంలో వెలసిన శ్రీసుందర సిద్ధివినాయక ఆలయంలో ఏప్రిల్ 10వ తేదీన గురువారం కుంభాభిషేక వేడుకలు నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేశారు. ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకుంటున్న రోగులు త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్లేందుకు వినాయక స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో దశాబ్దక క్రితమే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శ్రీసుందర సిద్ధివినాయక ఆలయాన్ని నిర్మించడం జరిగింది. అయితే ప్రస్తుతం వినాయక ఆలయాన్ని ఆధునికరించారు. ఇందులో భాగంగా దాతల ఆర్థిక సహకారంతో ఆలయానికి నూతనంగా గోపురం,స్వామి వారికి వెండి కవచం,కలశాన్ని నిర్మించారు.సిద్ధి వినాయక ఆలయాన్ని నిర్మించి 14 సంవత్స రాలు పూర్తయిన నేపథ్యాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య వేదపండితుల మంత్రోచ్ఛారణాలతో కుంభాభిషేకం జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆశాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పవిత్ర ఉషారాణి డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో నగిరి అర్బన్ యుపిహెచ్ కొత్తపేట, సత్రవాడలో వైద్యాధికారులకు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రుక్మిణి నీరజ గీత ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ కింద 50,000, 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయోపరిమించిన పెంచుతూ మెటర్నిటీ లీవుల కింద 180 రోజులు ఇస్తామని ప్రకటించడం జరిగింది. ప్రకటనకు పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేలకు పెంచాలని, అధికారులు ఆశాలకు కేటాయించిన పనులనే చేపించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ 10 వేలు రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, సాధారణ సెలవులు, వేతనముతో కూడిన మేటర్నిటీ సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని, ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష, గల్ల పరీక్ష, గల్ల సేకరణ పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు అన్నారు. ఆశాలా సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి జిల్లా సహాయ కార్యదర్శి పవిత్ర, మరియు నాయకులు మమతా ప్రియ మీనా నీరజా గీతా రుక్మని మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

29వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, నాయకత్వంలో ఇంటి స్థలాల పోరాట రిలే నిరాహార దీక్ష బుధవారం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ శ్రీదేవి సమస్యపై నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు, వేసవి తీవ్రతను తట్టుకొని నిరసన చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యం చేయడం బావ్యం కాదన్నారు. కూలి పోగొట్టుకుని గూడు కోసం కూర్చుంటే మిగిలేది కన్నీరేనన్నారు. గ్రామంలో ఉమ్మడి కుటుంబాలతో జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వేరు కాపురం తో ఉండాలంటే ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు, కణమనంబేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ లో 252, 253, 254 ఉన్న భూమి ఆక్రమణకు గురైంది. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గత నాలుగు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రిలే నిరాహార దీక్షతో సాధించడానికి సమయం ఇదేనన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. అధికారుల స్పందించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా దూరవిద్య పరీక్షలు

దూరవిద్య డైరెక్టర్ రమేష్ బాబు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయంలో దూరవిద్య విభాగం ఆధ్వర్యంలో దాదాపు 32 వేల మంది విద్యార్థులు ఏప్రిల్ 2వతేదీ నుండి పరీక్షలకు హాజరవుతున్నారనీ, బుధవారం 9వ తేదీ వరకు ప్రధాన కోర్సుల పరీక్షలు ముగిసినవనీ దూరవిద్యా విభాగా డైరెక్టర్ ఆచార్య పూకా రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా అండర్ గ్రాడ్యుయేట్ కి చెందిన కొన్ని ప్రత్యేక పరీక్షలు మరో వారంలో ముగియనున్నవని ఆయన అన్నారు. ఇప్పటివరకు పరీక్షలు అన్నీ ప్రభుత్వ కళాశాలలందు పోలీసు శాఖా సహకారంతో చాలా పకడ్బందీగా, పారదర్శకంగా, సవ్యంగా, సమస్యలు లేకుండా సాగినవని ఆయన అన్నారు. కొన్ని సమస్యాత్మక కళాశాలల వద్ద ప్రత్యేక పరిశీలక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణకు సహకరిస్తున్న ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కట్ట పుట్టాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి చెరువు కట్టకింద వెలసిన కట్ట పుట్టాలమ్మ ఆలయాన్ని బుధవారం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వంశపారంపర్య ధర్మకర్త కురకాల్వ వాసు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ వంశపారపర్య ధర్మకర్త కూరకల్వ వాసు ఆలయ మర్యాదలతో రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వచ్చిన ముదిరాజ్ నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మకర్త వాసు పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకున్నామని అన్నారు. మహిమగల అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం అమ్మవారి సేవలో పాల్గొంటామని తెలిపారు. ప్రభుత్వం ముదిరాజ్ లకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల మంది ముదిరాజులు ఉన్నామని అధికారంలోకి వచ్చిన నాయకులు ముదిరాజులకు కనీసం ఒక ఎమ్మెల్సీ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొర్ని వెంకటనారాయణ, ముదిరాజు రాష్ట్ర నాయకులు కోమటి విష్ణువర్ధన్, పాము రవికుమార్, బోనం శేషగిరిరావు, కనకట్ల మోహన్రావు, పెరమాళ్ళ వీరన్న, మనీ మేర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల 42వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల 42వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో కళాశాల జీవితం ప్రత్యేకమైన రోజని తెలిపారు. తల్లిదండ్రులను గౌరవించ డంతో పాటు, క్రమశిక్షణతో బాధ్యతగా మెలగాలని తెలిపారు. రాబోయే డిగ్రీ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. స్నేహం నిస్వార్థమైందని, మంచి స్నేహితులను కలిగి ఉండడం అదృష్టమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఎమ్మెల్యే సహకారంతో కళాశాల పురోభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో కళాశాల సాధించినటువంటి విజయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణాన్ని రంగురంగుల పూలు, బెలూన్లతో అలంకరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆధునిక, సంప్రదాయ వస్త్రాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, స్టూడెంట్ వైస్ ప్రెసిడెంట్ వి.వీరయ్య, డాక్టర్ పి, సుజనా,టి. నరసింహులు, డాక్టర్ వెంకట కృష్ణయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ, డాక్టర్ ఏ. దేవకి తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పుర ప్రముఖులు గంజి మాధవయ్య, జీవరత్నం నాయుడు, నారాయణ బాబు, పోలీస్ ఇన్స్పెక్టర్ సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పారిశుద్ధ్యం, నీటి సరఫరా విభాగాల కార్మికుల సమ్మె బాట

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మేజర్ పంచాయతీలోని పారిశు ద్ధ్యం, నీటి సరఫరా విభాగాల కార్మి కులు తమ సమస్యలు పరిశీలించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, బుధవారం కార్మి కులు సమ్మె బాట పట్టారు. ఈవో పీఆర్డి ప్రభురావు పంచాయతీ కార్యాలయానికి చేరుకొని కార్మికుల యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. నిర్దిష్టమైన హామీ వచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు కార్యాలయం ఎదుట బైఠాయిం చారు. డిపిఓ సుశీల దేవి ఫోన్లో కార్మికులతో మాట్లాడిన వారు సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మెను విరమించమని కరాకండిగా కార్మికులు తెలిపి సమ్మెను కొనసాగిం చారు. సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపి కార్మికులతో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, ఇంటి అద్దె దృష్టిలో పెట్టుకొని పంచాయతీ కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే మండలంలోని చిన్న పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు అధిక వేతనం చెల్లిస్తున్నారని కానీ మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచమంటే ఆదాయం లేదని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈవో పిఆర్డి ప్రభు రావు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కొన్ని సమస్యలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాము అని తెలిపారు. మంగళవారం డిపిఓ స్వయంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయం చేరుకొని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుబ్బరాజు, రమణారెడ్డి, చంద్రకళ కార్మికులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిమహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: పార్టీలకతీతం గా అర్హులైన ప్రతిమహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తా మని తెదేపా మహిళా నాయకురాలు, ఎంఎల్ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. బుధ వారం చంద్రగిరి పాతపేట, ధర్మరాజు లగుడి వీధిలో ఆమె మహిళలతో ముఖాముఖి కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి మహిళలు భారీగా హాజరయ్యారు. మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని పులివర్తి సుధా రెడ్డి అన్నారు. ధర్మరాజులగుడి వీధిలో సుమారు 12లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్టు ప్రజలకు వివరించారు. చిన్న తరహా పరిశ్రమలు, టైలరింగ్, అల్లికలు, డ్రైవింగ్, సెల్ఫోన్ రిపేర్ వంటి కోర్సులకు ఉచిత శిక్షణ ఇప్పించి ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం దోహదపడుతుందన్నారు. రేషన్ కార్డు, పెన్షన్, ఇంటి స్థలాలు వంటి సమస్యలకు సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలి అని సూచించారు. పార్టీలకు అతీతంగా చంద్రగిరి అభివృద్ధికి చేస్తామన్నారు. మహిళల నుండి ఆమె వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైయస్ జగన్ పోలీసులకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని టిడిపి నేత మధుసూదన్ రాయల్ తన నివాసం నందు బుధవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున మాజీ సీఎం పులివెందుల శాసనసభ్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి లింగయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి రావాలి గాని అక్కడ మీడియా సమావేశంలో మన రాష్ట్ర పోలీస్ వ్యవస్థను కించపరిచే విధంగా నీచాతి నీచంగా ఒక మాజీ సీఎం గా ఉండి పోలీసులను బట్టలు ఊడ తీస్తాం మాట్లాడడం చాలా బాధాకరమన్నారు గతంలో మీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులే ఇప్పుడు కూడా ఉన్నారన్నారు ఆనాడు వారు మీకు ఇష్టపూర్వకంగా పనిచేయడం వలన ఎంతోమంది ఐపీఎస్ ఎస్సీలు కోర్టులు చుట్టూ తిరుగుతూ నరకయాదన అనుభవిస్తున్నారన్నారు ఆనాడు నీకు సహకరించిన పోలీసులను ఇలా మాట్లాడటం అవివేకమన్నారు కాబట్టి తప్పనిసరిగా పోలీసులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ నాయుడు నూరుల్లా అనిల్ రాయల్ పర్వేజ్ ముబారక్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినరం సచివాలయంను సందర్శించిన డిపిఓ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం సచివాలయంను జిల్లా పంచాయ తీ అధికారి సుధాకర్‌రావు పరిశీ లించారు. ఈ సందర్భంగా హాలో రికార్డులను పరిశీలించారు. డిపిఓ వెంట ఈవో పిఆర్డి నాగర త్నమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నాయకులు కార్యకర్తలే

కార్యకర్తలకు సభ్యత కార్డులు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-చిత్తూరు: తెలుగుదేశం పార్టీలో నాయకులు కూడా కార్యకర్తలే, అందరూ కార్యకర్తలతో సమానమేనని ఎమ్మెల్యేలైనా పార్టీ అధిష్టానానికి సమాధానాలు చెప్పాల్సి ఉందని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం సాయంత్రం చిత్తూరు నియోజకవర్గంకు సంబంధించి కార్యకర్తే అధినేత కార్యక్రమాన్ని చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్లో నిర్వహించారు. కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే అభివృద్ధి పనులు అనుకున్న స్థాయిలో చేయించినట్లు చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ కలిసికట్టుగా కృషి చేశారని, అందరి కృషి వల్లే రికార్డు స్థాయిలో 65వేలపైగా సభ్యత్వా లు చేయించడం జరిగిందన్నారు. తదుపరి ఏడాది లక్ష్యకు పైగా సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమా లను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కుటుంబ సాధికార సభ్యుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన కొద్ది నెలల్లోనే అధిక మొత్తంలో నిధులను అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఉపాధి హామీ పథకం, ఇతర మార్గాల్లో నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదులో పాల్గొంచుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కార్డులను ఎంపీ ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, బూత్ కమిటీ, యూనిట్ కమిటీ, డివిజన్ కమిటీల ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరులో పోషణ్ పక్వాడ

విశాలాంధ్ర-పుత్తూరు: ఐసీడీఎస్ ప్రాజెక్టు పుత్తూరు పరిధిలోని పుత్తూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్సిలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 1000 రోజుల సంరక్షణ పైన గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమ బిందు గర్భవతులు తీసుకోవలసిన ఆహార పదార్థాలు మరియు పాటించవలసిన జాగ్రత్తలను వివరిం చారు. రక్తహీనత రాకుండా తీసుకోవలసిన ఆహార పదార్థాలను వివరించారు. సిడిపిఓ ప్రమీల మాట్లాడుతూ గర్భస్థ దశ నుంచి బిడ్డకు 2 సంవత్సరాల వయస్సు వరకు 1000 రోజుల పాటు తీసుకునే సంరక్షణతో బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితం అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్సి హెడ్ నర్స్ దిల్షాన్ డెంటల్ డాక్టర్ పల్లవి ఐసీడీఎస్ సూపర్వైజర్లు సంధ్య, గీతాంజలి, అనిత మరియు అంగన్వాడి కార్యకర్తలు, హెల్త్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గాజులుమన్యంలో మెగా మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

కరపత్రాలను ఆవిష్కరించిన - డాక్టర్ రేఖా కత్తుల, తేజోవతి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గాజుల మన్యంలో ఈనెల 13వ తేదీ ఆదివారం జరిగే ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్విని యోగం చేసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి సతీమణి డాక్టర్ రేఖ కత్తుల కోరారు. రాష్ట్ర వన్నికుల క్షత్రియ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి కోరారు. బుధవారం సాయంత్రం గాజుల మన్యంలో మెగా మెడికల్ క్యాంపు కరపత్రాలను డాక్టర్ రేఖ కత్తుల కోరారు. రాష్ట్ర వన్నికుల క్షత్రియ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ జి పాలెం తేజ వతి, బిజెపి నాయకులు ఇందు కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. రేణిగుంట మండలం గాజులమన్యం గ్రామంలో శ్రీకృష్ణ భజన మందిరం కమిటీ అధ్యక్షులు మిద్దె ఇందు కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, క్షత్రియ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి ఆధ్వర్యంలో రేవా డయాబెటిస్ క్లినిక్ సహకారంతో ఏప్రిల్ 13 ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబోతున్నారు. ఈ శిబిరంలో స్త్రీల వ్యాధి నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, కీళ్ల వ్యాధులకు, జనరల్ వ్యాధులకు సంబంధించి వివిధ వైద్య నిపుణులచే జరుగుతున్నట్లు డాక్టర్ రేఖ కత్తుల రేణిగుంటలో బుధవారం సాయంత్రం మీడి యాకు తెలియజేశారు. మందులతో పాటు గ్లూకోమీటర్లు కూడా ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న టువంటి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి కోరారు.

వీగిపోయిన అవిశ్వాసం

విశాలాంధ్ర-వెంకటగిరి: అవిశ్వాసానికి వ్యతిరేకంగా నిలిచిన19 మంది వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు 6 మంది కౌన్సిలర్లు గైర్హాజరు పంతం నెగ్గించుకున్న నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వెంకటగిరి పురపాలక చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉత్కంఠ పరిణామాల మధ్య బుధవారం వీగిపోయింది. మొత్తం 25 మంది కౌన్సిలర్లు కు గాను 19 మంది వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు అవిశ్వాసంకి వ్యతిరేకంగా నిలవడంతో ఆ తీర్మానం వీగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్, అవిశ్వాస తీర్మానం ప్రొసిడింగ్ అధికారి రాఘవేంద్ర మీనా ప్రకటించారు. మున్సిపాలిటీలో ఉన్న 25 వార్డులో కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి తరపున గెలుపొందారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముగ్గురు కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. గత నెల 18వ తేదీన వెంకటగిరి మున్సిపల్ కౌన్సిల్ కొలువుదిరి నాలుగేళ్లు పూర్తయిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న నక్క భానుప్రియ పై ఈ నెల 19న 16 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ని కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని ప్రతిపాదించారు. ఎన్నికల కమిషన్ గురువారం అవిశ్వాస తీర్మానం నిర్వహించగా వైఎస్ఆర్సిపి తరపున 19 మంది కౌన్సిలర్లు నిలిచి అవిశ్వాస తీర్మానంకు వ్యతిరేకంగా ఓటు వేశారు. 6 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం సమావేశానికి గైర్హాజర య్యారు. దీంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రకటించారు.

ప్రకృతి వ్యవసాయంతో పెరటి తోటలను సాగుచేయాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: గ్రామాల్లో ప్రజలు ప్రకృతి వ్యవసాయంతో పెరటి తోటలను సాగు చేయాలని ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి అన్నారు. స్వయం సహాయక సంఘాల లోని సంఘమిత్రలు, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బందితో ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరటి తోటలు సాగు చేసిన కూరగాయలను తినడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. రసాయన ఎరువులను వాడటం వలన భూమి దెబ్బ తింటుందన్నారు. భూమిలో పోషక విలువలు తగ్గి పంట దిగుబడి కూడా రాదన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పంట సాగుకు ఖర్చు కూడా తక్కువ అవుతుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను సాగు చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలకు మార్కెట్ లో మంచి డిమాండ్ కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారులు ఫైజున్నిసా, ఏవో సుధారాణి, ఏపీఎం హరి, సీసీ రమేష్, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది వేణి, రెడ్డెమ్మ, కోమల, సుధారాణి, రూపకల, ఐసీఆర్పీలు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: తమ్మినపట్నం గ్రామ పంచాయతీ గుమ్మళ్ళదిబ్బ ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణం కోసం షుమారు 3 కోట్లు రూపాయల నిధులు సిద్ధంగా ఉన్నాయని కానీ పరిపాలన అనుమతుల విషయంలో కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయని వాటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను తమ్మినపట్నం సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం బుధవారం కోరారు. తీరప్రాంతంలోని కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ ను కలసిన సర్పంచ్ నెల్లిపూడి రహదారి ఏర్పడితే బీచ్ సందర్శించడం కోసం పర్యాటకులు పెరగతారని తెలిపారు. తద్వారా స్థానికులకు ఉపాధి కొంత మేలు జరుగుతుంది అని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా రహదారి ఏర్పాటు కోసం తనవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

ధనలక్ష్మిని సంఘమిత్రగా కొనసాగించండి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాజకీయ కక్షలతో పొదుపు సంఘాల్లోని సభ్యులు అందరికీ మంచి చేస్తున్న సంఘ మిత్రలను తొలగించవద్దని తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి ఎంపీడీవో రామచంద్రకు సూచించారు.గత కొంత కాలంగా మండలంలోని కేసీపేటకు చెందిన సంఘమిత్ర ధనలక్ష్మిని విధులు నుంచి తొలగించాలని వెలుగు ప్రాజెక్టు ఏపీఎం నాగేశ్వరరావు తమ సిబ్బంది ద్వారా వేదించడాన్ని సవాలు చేస్తు స్థానిక వైఎస్ఆర్‌సీపీ నేత తులసీరెడ్డి సహకారంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. పొదుపు సంఘాల్లోని మెజారిటీ సభ్యులు ఆ సంఘమిత్ర వద్దని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే తప్ప సంఘమిత్రలను తొలగించరాదన్న నిబంధనను సంబంధిత అధికారులు పక్కనపెట్టడాన్ని తప్పుపట్టిన హైకోర్టు ధనలక్ష్మిని సంఘమిత్రగా కొనసాగించాలన్న ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వులను చేతబట్టుకుని ఎంపీడీవో కార్యాలయంకు వచ్చిన ఆమె ఎంపీపీ మూలం చంద్ర మోహన్‌రెడ్డిని ఆశ్రయించారు. ఈ మేరకు స్పందించిన ఆయన రాజకీయ కక్షలతో సంఘ మిత్రలను తొలగించడం ఎవ్వరికీ మంచి కాదని, గ్రూపు సభ్యులు వద్దంటే తప్ప ఇకపై అడ్డదారిలో తొలగింపు పనులు చేయవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం బాధితురాలు ధనలక్ష్మి తీసుకువచ్చిన వినతి పత్రంతో పాటు కోర్టు ఉత్తర్వులను వైస్ ఎంపీపీలు మాదవరెడ్డి, యశోదలతో కలసి ఎంపీడీవో రామచంద్రకు అందజేశారు.

ఘనంగా కోదండరామునికి గరుడసేవ

విశాలాంధ్ర-చిల్లకూరు: తమ్మినపట్నం గ్రామం శ్రీ కోదండరామస్వామి వారికి శ్రీరామనవమి బ్రహ్మోత్సవంలో ఐదవరోజు గరుడ సేవ, గరుడోత్సవం ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. కోలాటం, పండరి భజన మరియు మాధవ్ ఈవెంట్స్ వారు భారీ సంగీత, నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ కోట సతీష్ యాదవ్, సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. గిరిక్రిష్ణ అన్ని చర్యలు తీసుకున్నారు. చిల్లకూరు పోలీసు వారు అవాంఛనీయ సంఘటనలు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అశేషంగా భక్తులు గరుడోత్సవంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పాలసముద్రం: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు అని తాసిల్దార్ అరుణ కుమారి అన్నారు. బుధవారం నాడు తమిళనాడుకు చెందిన వ్యక్తి తిరుమల రాజపురం రెవిన్యూ ఒక ఎకరా 8 సెంట్లు భూమి కొనుగోలు చేశాడు. దీని ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేయడంతో వీఆర్వో హెచ్చరించిన ఫెన్సింగ్‌ను తొలగించకపోవడంతో తాసిల్దార్ తన బృందంతో కలిసి వెళ్లి ఫెన్సింగ్ ను తొలగించి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నారు అదేవిధంగా తిరుమల రాజపురం గ్రామానికి చెందిన వేలు అనే వ్యక్తి ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఆవుల షెడ్డు నిర్మించడంతో దాన్ని కూడా ఆమె తొలగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ మోడల్‌లో పలమనేరు బస్టాండ్ అభివృద్ధి

ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ఆర్టీసీ బస్టాండు రూపు రేఖలు మారనున్నాయి. ఇక్కడి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చొరవతో ప్రభుత్వం ఈ బస్టాండ్ ను పీపీపీ(ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్) విధానం ద్వారా అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. ఈ విధానం ద్వారా ప్రస్తుత బస్టాండ్ దశ, దిశ మారడమే గాక ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగానూ నిలవనుంది. ప్రస్తుతం ఇక్కడ నాలుగు ఫ్లాట్ ఫాంలు మాత్రమే కలిగి ఉండడంతో ప్రయాణికుల రద్దీ తో ఏమాత్రం సరిపోవడం లేదు. దీనికి తోడు గత ప్రభుత్వంలో దాదాపు 13 సర్వీసులను అప్పటి ప్రజా ప్రతినిధులు ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఎంతో ప్రాశస్త్యం ఉన్న డిపో మరియు బస్టాండ్ లు వెలవెల పోయే పరిస్థితికి చేరింది. ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి డిపో పూర్వ వైభవానికి పూనుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు నెలల్లోనే నూతన సర్వీసులను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా ప్రస్తుతం బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. పీపీపీ విధానం ద్వారా బస్టాండ్లో సుమారు పది ఫ్లాట్ ఫాం ల ఏర్పాటుతో పాటు షాపింగ్ గదుల నిర్మాణం ప్రయాణికులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో డిపో మేనేజర్ స్వామి మరియు సిబ్బందితో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆ కోణంలో ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఇక్కడి నుంచి తరలించిన బస్సు సర్వీసులు త్వరలోనే తిరిగి పునరుద్ధరించేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఎలా ఉండగా రేపు బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం- దాసర్ల పల్లె సర్వీసును ప్రారంభించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఏదేమైనా పీపీపీ విధానంలో పలమనేరు బస్టాండుకు మహర్దశ రానుంది.

సమాజ సేవకు పాటుపడాలి: ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన రైజ్ బయోనిక్స్, పలమనేరు హెల్పింగ్ హాండ్స్, జాయినింగ్ ద డాట్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలను ఉచితంగా అమర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు నిర్వాహకులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవగా భావించి ప్రతి ఒక్కరూ వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు సమాజానికి దోహదపడాలన్నారు. అనంతరం 27 మంది లబ్ధిదారులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు కు చెందిన రైజ్ బయోనిక్స్ సీఈఓ అరుణ్, జాయినింగ్ ద డాట్స్ నిర్వహకులు ధనంజయ, శ్రీపురం సీతా రామయ్య, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ శివ, జ్ఞానేష్, శక్తి, లోకేష్, చీఫ్ మొబలైజేషన్ ఆఫీసర్ జయప్రకాశ్ నాయుడు, భవిత టీచర్స్ తులసినాథం నాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్‌లు తెలిపారు. బుధవారం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు గుండె, బీపీ, షుగర్ ఉదర, రక్త పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలను ప్రతిరోజు వేసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు పండ్లు, కోడిగుడ్లను తీసుకోవాలని కోరారు. పౌష్టికాహారమైన ఎండు ఖర్జూరాలు, ద్రాక్ష, బాదంపాలు తీసుకోవాలన్నారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా మంచి నీళ్లను, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. నూనె, మసాలా కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది కాదని అన్నారు. అలాగే గర్భవతులు శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కోరారు. పుట్టిన బిడ్డకు జీరో డోస్ పోలియో చుక్కలు, ఇంజక్షన్, హెపటైటిస్ బి, ఇంజక్షన్ బీసీజీ వేయించాలన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే సంపూర్ణ పోషణను తప్పక తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శ్రీధర్ యాదవ్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: రాష్ట్ర గనుల ఎక్సైంజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ బుధవారం నాడు తిరుపతిలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తామని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతామని ఆయన హామీ ఇచ్చారన్నారు తరువాత ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన అన్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీల కార్యదర్శి రాకేష్ కిరణ్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా జిల్లా జడ్జి దొరస్వామి తనయుడు ఉమ్మడి జిల్లా బీసీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పార్టీ నాయకులతో తిరుపతిలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతికి దెబ్బ తగలడంతో వారిని కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సత్యవేడు కు చెందిన మరో కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చెప్పారు కానీ ఒకటి కూడా సక్రమంగా ప్రజలకే చేయలేదని మండలాల్లో పేదవారికి అందడం లేదని వారు అన్నారు సత్యవేడు నియోజకవర్గంలో వెనకబడిన ప్రాంతం కాబట్టి అన్ని విధాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వాలు భారీగా నమోదు చేయాలని కోరారు ఎక్కడ చూసినా కూడా వైసిపి నాయకులకు చేదు అనుభవం తగులుతుందని పార్టీలో చూడకుండా పేదవారిని అని విధానాలు ఆదుకోవాలని వారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'మహతి' సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహతి ఫౌండేషన్ వారిచే గర్భిణీల కొరకు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ చందర్ గర్భిణీలను ఉద్దేశించి పలు సలహాలు సూచనలను చేయడం జరిగినది. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగినది. మహతి ఫౌండేషన్‌ను నాగరాజు చైర్మన్‌గా వ్యవహరిస్తూ నియోజకవర్గంలోని సమస్యలలో తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిహెచ్ఓ అనురాధ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రస్తాపోరంబోకు స్థలం రెవెన్యూ స్వాధీనం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో ఉన్నటువంటి శేషే గౌడు ఇటుకల ఫ్యాక్టరీకి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ నాలుగు రస్తా పోరంబోకు స్థలాన్ని ఎట్టకేలకు రెవెన్యూ శాఖ వారు స్వాధీనపరచుకోవడం జరిగినది. మంగళవారం ఈ స్థలాన్ని స్వాధీనపరుచుకోవ డానికి రెవెన్యూ వారు అచ్చటికి వెళ్ళగా, కొందరు వారిని అడ్డగించిన కథనాన్ని విశాలాంధ్రలో ప్రచురించడం జరిగినది. ఈ క్రమంలో బుధవారం ఉదయం గంగవరం సిఐ ఆధ్వర్యంలో పోలీసు వారు ఎస్కార్టుతో మండల ఎమ్మార్వో,ఆర్ ఐ వీఆర్వోలు తలారీలు తదితర రెవెన్యూ సిబ్బందితో వెళ్లి ఆ ప్రదేశాన్ని స్వాధీనపరుచుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాధవ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి ఆక్రమణలను సహించేది లేదని ఇది ప్రారంభం మాత్రమే ఇంకా కొన్ని ఆక్రమణలను తొలగించాల్సి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటుక రాళ్ల ఫ్యాక్టరీ యజమాని శేష గౌడు అన్న కుమారుడు భాను ప్రకాష్ గౌడు మాట్లాడుతూ ఇది అక్షరాల కక్షపూరిత చర్య అని మండలంలో ఎన్నో ఆక్రమణలు ఉండగా తమ బాబాయ్ స్థలాన్ని స్వాధీనపర్చుకోవడం సబబు కాదని ఆవేదన వ్యక్తపరిచారు.

పేదల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ లక్ష్యం

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు: ఆకలితో అలమటిస్తున్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే అన్న క్యాంటీన్ లక్ష్యమని, నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. పుత్తూరు పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు 62.10 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే భాను ప్రకాష్ బుధవారం ప్రారంభించారు. దిగవంతనేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే పేదలకు అన్నం వడ్డించి వారితో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 500 మందికి టిఫిన్, మధ్యాహ్నం భోజనము, రాత్రి భోజనం హరే కృష్ణ ఏజెన్సీ ద్వారా ఏర్పాటు చేయబడిందని తెలిపారు. తర్వాత డిమాండ్ ని బట్టి పెంచేదాన్ని కూడా అవకాశం ఉంటుందని తెలియజేశారు. పేదవాడికి రూ.5కే భోజనం ఏర్పాటు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్న నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బి యుగంధర్, కరుణాకరన్ మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ, తాసిల్దార్ వెంకటేశ్వర్లు టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భవ తులకు, బాలింతలకు పోషణ్ పక్వాడ్‌పై అవగాహన

విశాలాంధ్ర-వెంకటగిరి: పోషణ్ పక్వాడ్‌లో భాగంగా బంగారు పేట పిహెచ్‌సిలో గర్భవతులకు, బాలింతలుకు 1000 రోజుల ప్రాము ఖ్యత గురించి తెలియజెప్పడం జరిగిందని సిడి పిఓ షంషాద్ బేగం తెలియజేశారు. ఈ సందర్భంగా బేగం తెలియజేస్తూ ప్రతి గర్భవతి, గర్భం దరించినప్పటి నుండి పుట్టబొయె బిడ్డకు 2 సంవత్సరాల వరకు శ్రద్ద తీసుకోవాలని, గర్భవతి 1000 రోజులలో గర్భిణీ స్త్రీ త్వరితగతిన అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని, 4వ నెలలో టిటి ఇంజెక్షన్ చేయించుకోవాలని, కనీసం 4 అరోగ్య పరీక్షలు చెయించు కోవాలని, ప్రతినెలా బరువు తూకం వెసుకో వాలని, సమతుల ఆహారంతో పాటు 2 గంటలు విశ్రాంతి తీసుకోవాలని, ఆసుపత్రి లోనే కాన్పు కావాలని, పుట్టిన ఆరగంటలోని ముర్రు పాలు ఇవ్వాలని, 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు వేయించాలని, 7వ నెల నుండి అపమనుబంధ పోషకాహారం మొదలు పెట్టి 2 సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని, ప్రతి నెల బిడ్డ బరువు తూయించి కార్డునందు నమోదు చేయించు కోవాలని, పరిశుభ్రత అనేది చాలా ముఖ్యమని, పిల్లలకు ఆహారం పెట్టేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని, సిడి పిఓ షంషాద్ బేగం తెలియజేయడం జరిగింది. డాక్టర్ రక్తం హీనత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు అరోగ్య సిబ్బంది అంగన్వాడి సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారికి ఓ రూలు... ప్రజలకు మరో రూలా?

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ అధికారులు కాలువల నిర్మాణం చేపడుతున్నారు. ఆ కాలనీలో ప్రజలందరి ఇళ్ళ ముందర కాలువను జెసిబితో తొవ్వించారు. ఇక్కడ ఎవరైతే కాలువపై మెట్లు నిర్మాణం చేసుకున్నారు. అవన్నీ కూడా తొలగించారు. కానీ ఓ పంచాయతీ అధికారి అతని ఇంటి ముందర జెసిబి తో తవ్వొద్దని హుకుం జారీ చేయడంతో, అక్కడ కాంటాక్ట్ తీసుకున్న వ్యక్తి వెను తిరిగి వెళ్ళిపోయాడు. దీంతో చేసేది ఏమీ లేకుండా అధికారి చెప్పినట్టు మనుషులతో తొవ్విస్తున్నారు. అతని ఇంటి వద్ద మెట్లు తొలగించకుండా కాలువ నిర్మాణం ఎలా చేపడుతారో ఆ కాంట్రాక్టర్కే తెలియాలి. ఇలాంటివి పునరావృతం అయితే, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి పనులు చేస్తారు. దీంతో సామాన్య ప్రజలకు ఓ న్యాయమా, అధికారులకు నాయకులకు న్యాయమా అంటూ అక్కడి ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. అయ్యా కమిషనర్ ఇకనైనా మీరు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే నాని సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్ట వలసిన పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని,ఆ పంచాయతీని మిగతా పంచాయతీలకు ఆదర్శంగా తయారు చేయాలన్నారు. గాంధీపురం పంచాయతీ వద్దనున్న స్మశాన వాటికను పూర్తి స్థాయిలో ఆధునీకరించి అంత్యక్రియలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అలాగే గాంధీపురం పంచాయతీ పరిధిలోని మదర్ డెయిరీ నుంచి అవిలాల చెరువుకు వచ్చే వ్యర్థాలు వల్ల భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు దుర్గంధంతో అల్లాడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నట్టు అధికారులు ఆయనకు తెలిపారు.దీనిపై వెంటనే స్పందించిన ఆయన ఆ విషయం పత్రికల్లో చూశానని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మదర్ డెయిరీకి నోటీసులు జారీ చేయాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి కూడ లెటర్ పెట్టాలని ఎంపీడీవో రామచంద్రకు ఆదేశించారు. ఇదే అంశం మీద జిల్లా అధికారులతో ఫోన్‌లో చర్చించిన ఆయన మదర్ డెయిరీ నుంచి అవిలాల చెరువుకి వ్యర్థాలు రాకుండా చూడాలని, ఫ్యాక్టరీ వాళ్లు మాట వినకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రగిరి మండలం కాశిపెంట్ల వద్దనున్న హెరిటేజ్ ఫ్యాక్టరీ నుంచి వ్యర్థాలు బయటకు రావడం లేదని, శుద్ధి చేసిన నీరు మాత్రమే బయటకు వస్తుందన్నారు. దాని వల్ల అక్కడ ప్రజల నుంచి ఏలాంటి ఫిర్యాదులు రావడం లేదన్నారు. అలాంటి చర్యలు మదర్ డెయిరీ వాళ్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పాల పదార్థాల అమ్మకాలతో కోట్ల రూపాయల వ్యాపారాలు సాగించే మదర్ డెయిరీ యాజమాన్యంకు ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే హక్కు లేదన్నారు. ప్రజలు సహకరించేంత వరకు సాఫీగా ఫ్యాక్టరీ నడుపుకోవచ్చని, తిరగబడితే ఎంత పెద్ద కంపెనీ అయినా మూత పడుతుందన్న ఆలోచన యాజమాన్యం గుర్తు పెట్టుకుని నడపాలన్నారు. నోటీసులకు స్పందించకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకోవాలన్న ఆయన అధికారులకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, అమిలినేని మధు, మధు శేఖర్, కత్తి సుధాకర్, గణపతినాయడు, మునిశేఖర్, సురేంద్ర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి?

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విధి నిర్వహణలో పక్షపాత రహితంగా ఉంటూ, చట్టాన్ని అనుసరించి పై అధికారుల సూచనలతో పనిచేస్తున్న పోలీసు వ్యవస్థలోని మా బిసిల బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు ప్రశ్నించారు. విలేకరుల పమావేశంలోఓ ఆయన మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూ చట్టప్రకారం నడుచుకునే రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను ఏకవచనంతో సంబోధిస్తూ, అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన జగన్ రెడ్డి వెంటనే బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ లాంటి ఓ క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఎంతటి ప్రమాదమో నిన్న మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అర్థమై ఉంటుందని తెలుపుతూ, అనంతపురం జిల్లా రాప్తాడులో కురుబ లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చే నెపంతో, బలప్రదర్శన ప్లాన్ అమలు చేశారు. సెన్సిటివ్ ప్రాంతం అని ముందే అప్రమత్తమైన పోలీసు అధికారులు 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వంపై బురదజల్లాలనే దురుద్దేశంతో వైసిపి అల్లరి మూకలు పోలీసులతో కావాలనే ఘర్షణ పడటం, తిరిగి పోలీసులనే నిందించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు. ఒంటి మీద ఖాకీ చొక్కా పడాలంటే ఎంత కష్టపడాలో తెలుసా జగన్ ? ఒక మహిళా ఎస్పీని పట్టుకొని బట్టలు ఊడదీస్తా అంటావా ? ఇదేనా నీ తల్లిదండ్రులు నీకు నేర్పిన సంస్కారం అని ప్రశ్నించారు. ఎవరో ఇస్తే వేసుకునే బట్టలు కాదు పోలీసు యూనిఫాం. కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో నెగ్గి, పోలీసుగా ఎంపికైన తర్వాత వేసుకునేదే యూనిఫాం. ఎవడో వచ్చి ఊడదీయటానికి పోలీసులు వేసుకునే యూనిఫాం అరటి తొక్క కాదని జగన్ రెడ్డిని హెచ్చరించారు. తాను ముఖ్యమంత్రిగా అధికారం ఎలగబెట్టిన ఐదు సంవత్సరాల పాటు తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే అధిక ప్రాధాన్యత కలిగిన స్థానాలలో పోస్టింగులు ఇచ్చి, అన్ని అర్హతలు కలిగిన సమర్థవంతమైన ఎందరో బిసి, యస్సీ, యస్టీ అధికారులను అప్రాధాన్యతా స్థానాలలో ఉంచి తీవ్రమైన వివక్ష చూపిన కుల పక్షపాతి జగన్ రెడ్డి అని, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో బిసి అధికారులు కీలక స్థానాలలో ఉండటం చూసి జీర్ణించుకోలేక పోతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని భూ సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం నాయకులు బుధవారం తహసిల్దార్ శ్రీదేవి ని పుష్పగుచ్చం అందిస్తూ శ్యాలువ తో సత్కరించి పరిచయం చేసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన సముద్రాల రవి నాయుడు, కారణి పంచాయితీ సర్పంచ్ పద్మమ్మ కుమారుడు కందేరి కార్తీక్ నాయుడు , మధు నాయుడు, మునిచంద్ర నాయుడు లు ఆమెతో ఈ సందర్భంగా మాట్లాడారు మండలంలో అనేక సమస్యలు పరిష్కారం చేయాలన్నారు ముఖ్యంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయి రేషన్ షాపులు మార్పులు విషయం రేషన్ కార్డులు కొత్తగా మంజూరు చేయుటకు, కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహ నిర్మాణాలకు ఇంటి స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్స్ అందించాలన్నారు, ప్రజా సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు, 22 ఏ కాలంలో ఉన్న భూములను పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు దీనికి సాహసిల్దార్ శ్రీదేవి సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.

అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే ఆరా

విశాలాంధ్ర-పలమనేరు: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి అధికారులతో బుధవారం ఆరా తీశారు. స్థానిక కార్యాలయంలో మున్సిపల్, అటవీ మరియు రెవెన్యూ అధికారులతో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలు, మున్సిపల్ పరిధిలోని తాగునీటి బోర్ల పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వీధి వ్యాతపారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, పెండింగ్‌లో మున్సిపల్ షాపింగ్ కంప్లెక్స్ పనులపై చర్చించారు. అదేవిధంగా గంటావూరు కాలనీలో ఇంటిపట్టాల విచారణపై రెవిన్యూ అధికారులతో ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక పలమనేరు మండలంలోని ముసలిమడుగు వద్ద ఏర్పాటు కానున్న ఎలిఫెంట్ హబ్ పనులపై స్థానిక ఎఫ్‌ఆర్వో నారాయణతో ఆయన సమీక్షించారు. ఇప్పటిదాకా జరిగిన పనులను త్వరలో వచ్చి పరిశీలిస్తామని ఆ ప్రాజెక్ట్ ఏర్పాటులో ఏదేని ఇబ్బందులుంటే తెలియజేస్తే పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. ఈ సమీక్షల్లో తహసీల్దార్ ఇన్బనాథన్, కమిషనర్ రమణారెడ్డి, ఆర్వో రవి రెడ్డి, సర్వే ఆఫీసర్ వెంకటరమణ రెడ్డి, మెప్మా సిఎంఎం బాబా, డిఈ సురేష్ కుమార్, ఏఈ స్వప్న ప్రియా, టిపిఎస్ ఇందిరా, వీఆర్వో కృష్ణ తదితరులున్నారు.

పారిశుద్ధ్య మెరుగుకు ప్రతి ఒక్కరూ సహకరించండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: పారిశుద్ధ్య మెరుగుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి కే.సుధాకర్రావు అన్నారు. బుధవారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం, సురేంద్రనగరం పంచాయతీలలో చేపడుతున్న పారిశుధ్య పనుల పరిశీలించారు. ఈ సందర్భంగా డీ పీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి పారిశుధ్యం లోపం లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించినట్లయితే పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమే కారణ మన్నారు. అధికారులు పారిశుధ్యం మెరుగుపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పారిశుధ్యం మెరుగులో భాగంగా రోడ్లపై వేసిన పేడ దిబ్బలను జేసీబీ యంత్రాల ద్వారా తొలగించారు. అలాగే డీఎం పురం గ్రామంలో ఉన్న ఫ్రంట్‌అఫ్ ఆయుష్ ఆయుర్వేద వైద్యశాలను సందర్శించి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. అలాగే ఆయుర్వేద ఆస్పత్రికి వచ్చిన వారితో డీపీవొ ముచ్చటించి వైద్య సేవల వివరాలపై వాకాబ్ చేశారు. డీఎంపురం చెత్తసేకరణ కేంద్రాన్ని సందర్శించారు. కార్వేటినగరం సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంలో సర్పంచ్లు ధనంజయవర్మ, పెరియ స్వామిరెడ్డి, ఎంపీడీవో చంద్రమౌళి, ఇన్చార్జి ఈవొ పీఆర్డీ నాగ రత్నమ్మ, కార్యదర్శులు హరికృష్ణ, సెల్వి, పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎల్జీ కంపెనీకి 320ఎకరాల కేటాయింపు కోసం భూ సేకరణ

– తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

విశాలాంధ్ర – సత్యవేడు: ఎల్జి కంపెనీకి 320 ఎకరాలు కేటాయింపు కోసం భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్టు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూసేకరణ ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మీడియాతో మాట్లాడుతూ భూసేకరణలో ఎలాంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా చూడడానికే స్వయంగా పరిశీలి స్తున్నా నన్నారు. ఎల్జి కంపెనీకి సంబంధించి 216 ఎకరాలను సేకరించడానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అయింది అన్నారు. మిగిలిన భూములను శ్రీసిటీ నుంచి తీసుకోవడం జరుగుతుంద న్నారు. భూములు ఇస్తున్న రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని రికార్డులను పక్కాగా పరిశీలిస్తున్నట్టు అని చెప్పారు. ఇందులో భాగంగానే 25 మంది సిబ్బందితో గతంలో ఎప్పుడూ లేనివిధంగా వీడియోగ్రఫీ చిత్రీకరణతో రికార్డులను పరిశీలించి క్రమ పద్ధతిలో రికార్డు గదిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరిహారం విషయంలో రైతులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియపై గ్రామ సభలు కూడా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. దీంతోపాటు మరో 2580 ఎకరాలకు సంబంధించి భూసేకరణకు గాను ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియ కూడా ప్రారంభమవుతుంది అన్నారు. డికెటి భూముల విషయంలో పట్టా ఉన్న రైతులు వేరే రైతులకు విక్రయించి ఉంటే సంబంధించిన రైతులందరికీ జారీ చేసి అవార్డు సమయంలో హక్కుదారులపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. శ్రీసిటీ ప్రాంతాల్లో వందలాది పరి శ్రమలు నడుస్తున్న పర్యావరణానికి ముప్పు ఏది లేదన్నారు. మిగిలిన ప్రత్యేక ఆర్థిక మండల్తో పోలిస్తే శ్రీసిటీ ఎంతో బెటర్ అన్నా రు. అలాగే చెరువులో పరిరక్షణ కూడా కొనసాగి స్తామన్నారు. నీటి నిల్వ లను పెంచడానికి అవసరమైతే కొత్త చెరువులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ రికార్డు గదిని పరిశీలించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్, రెవెన్యూడిటి త్యాగరాజ్, ఆర్ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఆరోగ్య సూత్రాలు పాటించాలి: చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర – చిత్తూరు: వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఆ రోగ్య సూత్రాలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ప్రజలకు సూచించారు. పెరికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరులోని సి.యస్.ఐ. చర్చిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రజల ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికల్ క్యాంపు నిర్వహించిన పెరికే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరికే వరప్రసాద్ ను ఈ సందర్భంగా ఎంపి అభినందించారు. ఉచితంగా పరీక్షల నిర్వహించుకున్న రోగులకు ఆయన మందులను పంపిణీ చేశారు. మారు తున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షల నిర్వహించుకొని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, సి.యస్.ఐ. చర్చ్ మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా ప్రారంభమైన సాంప్రదాయ వైద్య అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర –తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర విభాగం, పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్తంగా "సాంప్రదాయ ఔషధం ఆధునిక, సహజ చికిత్సల ఏకీకృత విధానం" అనే అంశంపై ఆచార్య కామాక్షి నిర్వహిస్తున్న మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సు బుధవారం వర్సిటీ సెనేట్ హాల్ నందు శ్రీ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీ రమ్యానంద భారతి స్వామిని, ఎస్వీ వేదిక్ వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ రమ్యానంద భారతి మాట్లాడుతూ భారతదేశంలో వృక్షజాతిలో, జీవేతర అంశాలలో ఔషధం గుణాలు వెలికి తీసిన ఘనత ప్రాచీన భారతీయులదని, దానిని ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేసి ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది గాని ఆమె అన్నా రు. ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాలు మన దేశం మర్చిపోయినా పాశ్చాత్య దేశాలు వాటిని ఆచరిస్తున్నాయన్నారు. అదే విధంగా ఆయుర్వేద, మంత్ర శాస్త్రం, యజ్ఞ యాగాలు నిర్వహించే సంబంధిత కుటుం బంలో 12 వ తరానికి చెందిన వాడిననీ ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్నారై డా కామేశ్వర రావు బద్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం, ప్రాచీన ఆయుర్వేద వైద్యా విధానం యొక్క అనుసంధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రపంచాన్ని వణికించిన కరోనా రోగానికి విరుగుడు కనుగొన్న పారంపర్య వైద్యుడు ఆన్నందయ్య కృషిని గుర్తుచేశారు. టీటీడీ అటవీ శాఖ అధికారి సెల్వం మాట్లాడు తూ దాదాపు 2000 ఏళ్ళ క్రిందట వున్న ఆయుర్వేద సంబంధిత గ్రంథాలు ప్రస్తుతం అందుబాటులో లేవని, కానీ అడవుల్లో జీవిస్తున్న గిరిజన తెగల కు ఆ వైద్యం గురించి ఇంకా అవగాహన ఉంద న్నారు. అడవిలో ప్రతి మొక్క ఆయుర్వేదానికి ఉపయోగపడుతుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టేట్ మెడికల్ బోర్డు అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూకృత, త్రేతా, ద్వాపర యుగంలో మనుషులు ఆరోగ్యంగా వుండేవారనీ, కానీ కలియుగంలో మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు రెండు తగ్గిపోయాయి. దేనికి మూల కారణం పారిశ్రామీకరణ, హైబ్రిడ్ ఉత్పత్తులను వాడడమే అనీ అన్నారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేణు దీక్షిత్ మాట్లా డుతూ రాక్స్ బుర్గీ అనే పాచ్యాత్య శాస్త్రవేత్త భారత దేశ ఆయుర్వేద పండితుల తో కలిసి పశ్చిమ కనుమల్లో ఆయుర్వేద మొక్కలని పరిశోధించి, ఆ వివరాలను గ్రంథస్తం చేసి పట్టుకెళ్లారన్నారు. అదేవి ధంగా ప్రస్తుతం చైనా ప్రభుత్వం సాంప్రదాయ చైనీస్ మెడిసిన్ ఆయుర్వేద వైద్య పద్ధతులను ఆచరణలోకి తీసుకువచ్చి ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేస్తుందన్నారు. ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి మాట్లాడుతూ ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను కూకటివేలతో పీకి, సాంప్రదాయ ఆయుర్వేద పద్ధతులను మెరుగు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకు రాలు ఆచార్య కామా క్షి, విభాగ అధిపతి ఆచార్య నాగలక్ష్మి దేవమ్మ, ఆచార్య విజయ, అధ్యాపకులు వేణు, అంకన్న, రూపేష్, శివాని, వివిధ రాష్ట్రాలకు చెందిన 400 మంది పారంపర్య వైద్యులు, ఎన్నారైలు పాల్గొన్నారు.

సాహిత్యం సమాజానికి తరగని సంపద

ఉగాది పురస్కారాలు భాషా సంస్కృతులకు గౌరవం

విశాలాంధ్ర – తిరుపతి : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిభావంతులకు ప్రదానం చేసిన కళారత్న, ఉగాది పురస్కారాలు తిరుపతి జిల్లా నుంచి పలువురు కళాకారులు సాహితీవేత్తలు స్వీకరించడం సంతోషకరమైన విషయమని సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి వి ఎస్ ఆర్ కృష్ణ మూర్తి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ ఆయన సాహిత్యం సమాజానికి తరగని సంపద అని మన పూర్వులు అందించిన ఈ సంపదను మనం మరింత అభివృద్ధి చేసి రాబోవు తరాలకు అందించా లన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లుగ ఆగిపోయిన ఉగాది పురస్కారాలను కూటమి ప్రభుత్వం కొనసాగించడం పట్ల హర్షం ప్రకటించారు. వక్తలు ఉమ్మడి చిత్తూరు జిల్లా పురస్కార గ్రహీతల ప్రతిభాపాటవాలను సభకు పరిచయం చేశారు. అనంతరం ముఖ్య అతిథితోపాటు నిర్వాహకులు –ఆచార్య కిరణ్ క్రాంతి చౌదరి, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ వి ఆర్ రాసాని, డాక్టర్ శ్రీవాణి ఎల్ల, డాక్టర్ ఉమా ముదు బాల, ఆకుల మల్లేశ్వరరావు, సాధన మునిరత్నం, పురుషోత్తమ నాయుడు, పి.తులసీనాదము నాయుడు, ముని మల్లికార్జున, పద్మనాభం, ఆర్ సి కె రాజు, పేట యుగంధర్ లను శాలువ, జ్ఞాపికలతో ఘనంగ సత్కరించారు. కాగా సభకు డాక్టర్ నేమిలేటి కిట్టన్న స్వాగతం పలుకగా, డాక్టర్ నడ్డి నారాయణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సాకం నాగరాజ, తోట వెంకటేశ్వర్లు, మన్నవ గంగాధర ప్రసాద్, ఏనుగు అంకమ నాయుడు, మల్లారపు నాగార్జున, టెంకాయల దామోదరం, ఆచార్య సర్వోత్తమ రావు, డా.తమటం రామచంద్రారెడ్డి, డా.డి. మస్తానమ్మ, మోహనముని శిద్దా రెడ్డి, డా. గాలి గుణశేఖర్, కొత్వాలు అమరేంద్ర, పేరూరుబాలసుబ్రమణ్యం,వి. జయరాం ప్రసాద్,డా. పొక్కళ్ళ సుభద్ర , శోభ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి–కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌కు

కేంద్ర మంత్రివర్గం ఆమోదం

- రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు రూ.1,332 కోట్లు మంజూరు

- కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

విశాలాంధ్ర – చిత్తూరు: తిరుపతి –కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి–కాట్పాడి వయా చిత్తూరు.. రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్రం 1332 కోట్లు మంజూరు చేసింది. 104 కి.మీ ల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసింది. తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు కు కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హామీ ఇచ్చారు. ఈ విషయంగా పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రిని కలిసి తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు విషయంగా ప్రస్తావించడంతో కేంద్రం ఈ పనులకు ఆమోదముద్ర వేసింది. దీంతో చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు కాబోతోంది. గతంలో చిత్తూరు రైల్వే స్టేషన్ లో ఆగని ఎక్స్ప్రెస్ రైళ్ళు జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వేస్టేషన్లో ఆగనున్నాయి. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తి ఆలయం, కాణిపాకం, గోల్డ్ అండ్ టెంపుల్ వంటి ఆలయాలను సందర్శించాల నుకునే భక్తులకు, కేంద్ర రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం సౌలభ్యంగా మారింది. అంతేకాకుండా తిరుపతి –కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ తో టూరిజం హబ్ గా మారే అవకాశం ఉంది. జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేసి, ప్రయాణికులకు వెసులుబాటు కల్పించాలని, తిరుపతి కాట్పాడి రైల్వే డబుల్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ, కేంద్ర రైల్వే శాఖామంత్రికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేయడంతో పాటు, పార్లమెంట్లో ప్రస్తావించడం, లిఖితపూర్వకంగా సమర్పించిన వినతికి, కేంద్ర రైల్వే శాఖ సానుకూలంగా స్పందించింది. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విన్నపాన్ని మన్నించింది. తిరుపతి –కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.